వెట్టి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 6 : రాష్ట్రంలో వెట్టిచాకిరీ వ్యవస్థ నేటికీ కొనసాగుతుందని, వెట్టి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని 40 స్వచ్ఛంద సంస్థలతోఏర్పాటైన 'స్వేచ్ఛా గమనం' కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గురువారం స్వేచ్ఛా గమనం కూటమి అవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. వెట్టిచాకిరికి గురవుతున్న వారికి ఆర్థిక సహాయం,ఉపాధి, పునరావాసం కల్పించాలన్నారు. దివ్య దిశ డైరెక్టర్ ఇసిడోర్ పిలిప్స్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డి.బాలకృష్ణ, సీనియర్ పాత్రికేయురాలు ఉమాసుధీర్, ఫౌండేషన్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణన్, న్యాయవాది మేరక మణి, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య మాట్లాడారు.

రేపు డాక్టర్ కేవీ రమణాచారి 73వ జన్మదిన వేడుకలు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 6 : సత్కళాభారతి, యువకళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సంయుక్తాధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో సాయంత్రం 4 గంటలకు విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్, ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, కార్మికశాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. విద్యాశంకర భారతీ స్వామి అనుగ్రహభాషణం చేయనున్నారని, రమణాచారిని ఘనంగా సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

యువత 'మత్తు'కు దూరంగా ఉండాలి

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్‌పీ నర్సింగ్ రావు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసాచారి, లాల్మాధర్, పాల్గొన్న విద్యార్థులు, కళాశాల సిబ్బంది

- డీఎస్‌పీ నర్సింగ్‌రావు
- ప్రగతి మహావిద్యాలయం లో విద్యార్థులకు అవగాహన

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 6 : శత్రు దేశాలు నార్కో టెర్రరిజం భావనతో యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్‌తో ప్రభావం చూపుతున్నాయని డీఎస్‌పీ నర్సింగ్‌రావు అన్నారు. గురువారం హనుమాన్ టెక్డీలోని ప్రగతి మహా విద్యాలయం డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో హెచ్ఎన్‌పీఎస్ బృందం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా డీఎస్‌పీ, హెచ్ఎన్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ లాల్మాధర్‌తో కలిసి కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో విద్యార్థుల జీవితాలు, వారి కుటుంబాలు ప్రమాదకరంగా మారతాయన్నారు.

మాదక ద్రవ్యాల ముప్పును ఎదుర్కొవడంలో టీజీ న్యాబ్ మెరుగైన పనితీరును కనబరుస్తుందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమస్యలను నివేదించడానికి 1908 టోల్ ఫ్రీ నంబర్‌లో సమాచారం ఇవ్వవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు నో డ్రగ్స్, నో ఆల్కహాల్, నో టుబాకో అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.

సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసా చారి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల రహిత జీవనశైలి వైపు నడవడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రగతి మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు భోధన, భోధనేతర సిబ్బంది, వందల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

మెహిదీపట్నం, ఫిబ్రవరి 6 : టోలిచౌకిలో ఫుట్‌పాత్ ఆక్రమణలతోపాటు, నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో అక్రమంగా నిర్మించిన షెడ్‌ను జీహెచ్ఎంసీ సర్కిల్ – 13 టౌన్‌ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు. టౌన్‌ప్లానింగ్ డీసీపీ కృష్ణమోహన్ పర్యవేక్షణలో సెక్షన్ ఆఫీసర్ ప్రకాశ్ సిబ్బందితో కూల్చివేతలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హుమాయూన్‌నగర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎవరైనా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాల ఇన్‌ఫ్లూయెంజాతో భయంలేదు..

- పశు వైద్య, పశు సంవర్ధకశాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ బీ. గోపి

మాట్లాడుతున్న డాక్టర్ బి గోపి, పాల్గొన్న అధికారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 6 : దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఏవీఎన్ ఇన్‌ఫ్లూయెంజా(బర్డ్ ఫ్లూ) కేసుల నేపథ్యంలో రాష్ట్రంలో ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, బాగా ఉడికించిన చికెన్, గుడ్లు తీసుకోవడం సురక్షితమని తెలంగాణ పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి తెలిపారు. గురువారం పశు వైద్య,పశు సంవర్ధక శాఖ పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖ అదనపు సంచాలకులు మల్లీశ్వరితో కలిసి అవగాహన కల్పించారు.

పౌల్ట్రీ రైతులు అవలంభించాల్సిన బయో సెక్యూరిటీ చర్యలపై అవగాహన కల్పించాలని ఈ సంధర్భంగా వెంకటేశ్వర హెచరీస్ జనరల్ మేనేజర్ కేజీ ఆనంద్,తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి శాఖ సంచాలకులను కోరారు. అనంతరం శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులను పటిష్టం చేశామన్నారు.పౌల్ట్రీ లేదా ఫీడ్‌ను రాష్ట్రంలోకి అనుమతించబోమని, ఈమేరకు 24 గంటలపాటు సిబ్బందిని నియమించామన్నారు. పశు వైద్యులు పౌల్ట్రీఫామ్‌లను సందర్శించి నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో భయాందోళనకు గురి చేస్తున్న బర్డ్ ఫ్లూతో భయపడాల్సిన అవసరం లేదన్నారు.

మల్లేపల్లిలో మట్టి తరలింపు

మెహిదీపట్నం ఫిబ్రవరి 6 : నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లిలో టెక్కీకి మసీద్ ప్రాంతంలో పేరుకుపోయిన మట్టిని గురువారం జీహెచ్ఎంసీ సిబ్బంది తరలించారు. ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఆధ్వర్యంలో మట్టి కుప్పల తరలింపు పనులు పూర్తయ్యాయి.

డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 6 : కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ అన్నారు. గురువారం రెయిన్‌బజార్ డివిజన్ గంగానగర్ నుంచి చంద్రానగర్ వరకు నిర్మిస్తున్న ఎన్‌పీ– 2 డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు అభివృద్ధిని అందించాలని సూచించారు.

నుమాయిష్‌కు లక్షల్లో సందర్శకులు

'భువన విజయం' కళాకారులతో కన్వీనర్ ముఖ్తార్ హైదర్. జాయింట్ కన్వీనర్ పి శ్రీనివాస్

అబిడ్స్, ఫిబ్రవరి 6 : అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు సందర్శకుల తాకిడి పెరుగుతున్నది. ఇప్పటి వరకు దాదాపు పద్నాలుగు లక్షల మంది నుమాయిష్‌కు వచ్చినట్లు సమా చారం. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో నుమాయిష్‌కు విచ్చేసి ఫుడ్ కోర్టు, అమ్యూజ్‌మెంట్ పార్క్ వద్ద సం దడి చేస్తున్నారు. సందర్శకుల రద్దీతో స్టాల్స్‌లో కొనుగోళ్ల సందడి నెలకొంది.

ఆకట్టుకున్న భువన విజయం నాటకం

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో భువన విజయం నాటకం సందర్శకులను ఆకట్టుకుంది. ఎగ్జిబిషన్ కల్చరల్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ ముఖ్తార్ హైదర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి భువన విజయం నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను కన్వీనర్ ముఖ్తార్ హైదర్, జాయింట్ కన్వీనర్ పి శ్రీనివాస్ అభినందించారు.

అదేవిధంగా శ్రీ నటరాజ నాట్యాలయం నేతృత్వంలో యువ కళాకారులు సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేసి సందర్శకులను అలరించారు.

నేడు హిందుస్తాని కవి సమ్మేళనం

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో శుక్రవారం రాత్రి హిందుస్తాని కవి సమ్మేళనం, ముషాయిరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కల్చరల్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ ముఖ్తార్ హైదర్ పేర్కొన్నారు.

డాక్టర్ వీపీ సింగ్, షకీల్ ఆజ్మి, అక్బర్ కషిఫ్ షాయరి, హిమాన్షీ బబ్రా, చిరాగ్ జైన్, కుషూబ్‌శర్మ కవి సమ్మేళనం, ముషాయిరాలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా.. : ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

మెహిదీపట్నం ఫిబ్రవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి గురువారం లంగర్‌హౌస్, గోల్కొండ, నానల్‌నగర్ డివిజన్లకు చెందిన మహిళలు చేరుకుని ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు తీసుకోవడంలో జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం నాయకులు వజీ ఉజ్జమాసిద్ధికీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కలిసి నడుస్తాం..

సమావేశంలో పాల్గొన్న ఈఓలు, అర్చక, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 6: దేవాదాయ ధర్మాదాయ శాఖలో అర్చక,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆయా సంఘాలు కలిసి ముందుకు నడుస్తామని దేవాదాయ అర్చక,ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు కాండూరి క్రిష్ణమాచారి, కన్వీనర్ పరాశం రవీంద్రాచార్యులు పేర్కొన్నారు. గురువారం గత పదిరోజులుగా ఓ వార్త పత్రిక(నమస్తే తెలంగాణలో కాదు)లో వచ్చిన కథనంతో తుల్జాభవన్ ధర్మశాలలో కార్యనిర్వాహణాధికారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అంజనారెడ్డి సమక్షంలో దేవాదాయ కార్యనిర్వాహణాధికారుల సంఘం అధ్యక్షులు ఈవో నరేందర్, ఉపాధ్యక్షుడు ఈవో సత్యచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈవో రాజేశ్,రిటైర్డ్ ఏసీ సురేందర్ ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి చర్చించారు. గత కొద్దిరోజులుగా అర్చక, ఉద్యోగులకు, కార్యనిర్వాహణాధికారుల మధ్య తప్పుడు సమాచారం వలన వివాదాలు జరుగుతున్నాయని, ఇదంతా సత్య దూరమని స్పష్టం చేశారు. ఓ వార్త పత్రికలో వచ్చిన కథనాన్ని వారు ఖండించారు. భవిష్యత్తులో కార్యనిర్వాహణాధికారుల సంఘం,అర్చక, ఉద్యోగుల సంఘాలు గతంలో మాదిరిగానే రెండు సంఘాలు కలిసి ముందుకు సాగుతాయని నిర్ణయించారు.

త్రీ, ఫోర్ వీలర్ వాహనదారులు డ్రెస్‌కోడ్ పాటించాలి

వాహనదారునికి అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది

కాచిగూడ,ఫిబ్రవరి 6: ఆటో, ఫోర్‌వీలర్ వాహనదారులు డ్రెస్ కోడ్‌ను తప్పకుండా పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఎస్సై కె.శ్రీకాంత్ సూచించారు. గురువారం నింబోలిఅడ్డాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ ధరించడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్, పెండింగ్ చలాన్లపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, క్షేమంగా ఇంటికి వెళ్లాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పకుండా ఉపయోగించాలని, హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. యువత బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఏఎస్సై అనిల్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

అంద్రూన్ కార్వాన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జియాగూడ కార్పొరేటర్ దర్శన్, స్థానిక నాయకులు

కార్వాన్. ఫిబ్రవరి 6 : జియాగుడా డివిజన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ బోయిని దర్శన్ పేర్కొన్నారు. డివిజన్‌లోని అంద్రూన్ కార్వాన్ బస్తీలో గురువారం సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీరు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్, అనంత క్రిష్ణ, మనీశ్ జైన్, క్రిష్ణ, జగదీశ్ యాదవ్, రాజా, మహేశ్వర్, జీత్ శర్మ, రేవాశర్మ, రమేశ్, రాజు, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ,ఫిబ్రవరి 6: యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. గురువారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రక్షాపురం కాలనీ శివాలయం టెంపుల్‌లో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత 24 ఏండ్లుగా విశ్వబ్రహ్మణ యువతీ యువకులు ఈ ఫౌండేషన్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ, ఏపీ, ఇతర రాష్ట్రాల యువతీ యువకులు పాల్గొని వివాహ సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9848199744 నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

లో ప్రెషర్ వాటర్ సమస్య పరిష్కారానికి కృషి

నీటి సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్, జలమండలి ఏఈ

కాచిగూడ,ఫిబ్రవరి 6: స్థానికుల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, మణియార్‌పట్టి, కుద్బిగూడ,మోతిమార్కెట్ తదితర బస్తీల్లో జలమండలి అధికారులతో గురువారం పాదయాత్ర నిర్వహించి లోప్రెషర్ వాటర్ సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోప్రెషర్ వాటర్ సమస్యను తీర్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి ఏఈ భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్‌యాదవ్, భీమ్‌రాజ్, శంకరమ్మ, సుజాత,సంతోశ్, రవి యాదవ్, రామకృష్ణ, పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 6: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35) గురువారం ఉప్పుగూడ–యాకత్‌పుర రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు గోధుమ రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంట్ ధరించి, 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

జైపూర్ రైల్లో చోరీ

కాచిగూడ,ఫిబ్రవరి 6: జైపూర్ రైల్లో ప్రయాణికుడి వెండి అభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. దోమలగూడ ప్రాంతానికి చెందిన యోగేశ్‌గుప్తా కుమారుడు మనీశ్‌గుప్తా(35) వృత్తి రీత్యా బ్యాంక్ ఉద్యోగి. జైపూర్–కర్నూల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో జైపూర్ జంక్షన్‌లో బ్యాగు చూసుకోగా అందులో 170 గ్రాముల వెండి అభరణాలు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం ఇండోర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

పెండింగ్ పనులను పూర్తి చేయండి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 6 : అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి నియోజకవర్గ విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ షేక్ ఖాసీం పేర్కొన్నారు. గురువారం జీహెచ్ఎంసీ సర్కిల్–12 కార్యాలయంలో ఇంజినీరింగ్ ఈఈ లాల్‌సింగ్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్‌తో డాక్టర్ షేక్ ఖాసీం సమావేశమయ్యారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

జనావాసాల్లో ప్రమాదకర పరిశ్రమలు!

- గాంధీనగర్‌లో అక్రమంగా షెడ్ల ఏర్పాటు
- ప్రజారోగ్యాన్ని పట్టించుకోని అధికారులు

గాంధీనగర్‌లో అక్రమంగా ఏర్మాటు చేసిన షెడ్

కొనసాగుతున్న పరిశ్రమలు

చార్మినార్, ఫిబ్రవరి 6 : నివాస ప్రాంతాల్లో ప్రమాదకర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా కాలనీలు కాలుష్య కారక ప్రాంతాలుగా మారిపోతున్నాయి. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారుల ఉదాసీనత కారణంగా తాము అనారోగ్యం పాలవుతున్నామని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫలక్‌నుమా సర్కిల్ గాంధీనగర్ ఏరియాలో మినీ పారిశ్రామికవాడగా వృద్ధి చెందుతున్నది. జనావాసాల మధ్య కాలుష్య కారక పరిశ్రమలను స్థాపించకుండా ప్రభుత్వాలు ప్రత్యేక పారిశ్రామిక వాడలను నెలకొల్పుంతుటాయి. కానీ ఇక్కడ అలాంటి నిబంధనలేవీ పట్టించుకోకుండా షెడ్‌లను ఏర్పాటు చేసి పరిశ్రమల నిర్వాహకులకు అద్దెకిస్తున్నారు. దాంతో అక్కడ రసాయన ద్రవ్యాలతో ఉత్పత్తులు చేపడుతుండటంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాలను చూపిస్తున్నాయి. దుర్గంధ పూరిత వాసనలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నివాసిత ప్రాంతాల్లో పరిశ్రమలేంటని ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో వెళ్లండంటూ పరిశ్రమల నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాగా గాంధీనగర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ ఉందని, ఇప్పటి వరకు 25 షెడ్‌లను ఏర్పాటు చేసినా ఏ అధికారి గాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గానీ ప్రశ్నించలేదని నిర్వాహకుల్లో ఒకరు ధీమాగా చెబుతుండటం గమనార్హం.

అక్రమ కట్టడాలే.. కానీ ఏం చేస్తాం..

గాంధీనగర్ ఏరియాలో పరిశ్రమల నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. షెడ్‌ల నిర్మాణాలకు సైతం అనుమతులు జారీ చేయలేదని ఫలక్‌నుమా సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మెహ్రా తెలిపారు. షెడ్ నిర్మాణాలపై సమయం వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటామని సెక్షన్ అధికారి మహేందర్ తెలిపారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..

మెహిదీపట్నం ఫిబ్రవరి 6 : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం మెహిదీపట్నం,ఆసిఫ్‌నగర్ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. జల మండలి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఏఎస్ఐగా పదోన్నతి..

ఏఎస్ఐ నర్సింహకు స్టార్‌ను అందజేస్తున్న డీసీపీ అక్షాన్ష్ యాదవ్

కాచిగూడ,ఫిబ్రవరి 6: హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన వామిదొడ్ల నర్సింహ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. గురువారం సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ అక్షాన్ష్ యాదవ్ నర్సింహకు స్టార్‌ను అందజేశారు. సెంట్రల్ జోన్ కార్యాలయంలో నర్సింహను అడిషనల్ ఎస్పీ ఆనంద్, ఇన్‌స్పెక్టర్ కిషన్, ఎస్సైతోపాటు సిబ్బంది అభినందించి, ఘనంగా సన్మానించారు. గతంలో టాస్క్‌ఫోర్స్, తదితర విభాగాల్లో పని చేసి 100కు పైగా రివార్డులను అందుకుని ఉన్నతాధికారుల మన్ననలు పొందినట్లు ఏస్సై నర్సింహ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అంబర్‌పేట, ఫిబ్రవరి 6 : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ–సీ2 ఏడీఈ జి.నాగేశ్వర్‌రావు తెలిపారు. గాలిపటాల తొలగింపు, లైన్, డీటీఆర్ ఏబీ స్విచ్‌లను సరిదిద్దడం, నిర్వహణ కోసం ఈ క్రింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి ఓపెన్ తెలంగాణ కుస్తీ పోటీలు ప్రారంభం

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డికి బ్రోచర్‌ను అందజేస్తున్న ఆర్గనైజర్ ధరమ్‌సింగ్ పైల్వాన్ తదితరులు

జియాగూడ/కార్వాన్, ఫిబ్రవరి 6 : వీర్ చంద్రశేఖర్ అజాద్, బోలుసింగ్ కేసరి 4వ ఓపెన్ తెలంగాణ కుస్తీ పోటీలు జియాగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో గురువారం నుంచి ప్రారంభమైనట్లు ఆర్గనైజర్ ధరమ్‌సింగ్ పైల్వాన్ తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివసేనరెడ్డిని ఆహ్వానిస్తూ బ్రోచర్‌ను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ ధరమ్‌సింగ్ పైల్వాన్ మాట్లాడుతూ.. జియాగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో గత నాలుగేండ్లుగా బోలుసింగ్ కేసరి పేరుతో ఓపెన్ తెలంగాణ కుస్తీపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 6 నుంచి 9 వరకు సాయంత్రం 3 నుంచి రాత్రి 9 గంటల వరకు